నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





## కర్నూలు | నంద్యాల

శనివారం | 31 ఆగస్టు 2024 పేజీలు 8


# భగవాన్ సత్యసాయి సేవలు మరువలేనివి

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భగవాన్ పుట్టపర్తి సత్యసాయిబాబా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరం లోని నెహ్రూనగర్‌లో శ్రీసత్యసాయి కళా మందిర్‌ను శుక్రవారం టీజీ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయిబాబా ఎంతో గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారన్నారు. తన ప్రవచనాలతో ఎంతోమంది జీవితాలలో మార్పు తెచ్చిన

మిగతా 2లో



శ్రీసత్యసాయి కళామందిర్‌ను ప్రారంభిస్తున్న టీజీ. వెంకటేష్

# నీళ్లకు నిధులిస్తారా ?



- పెండింగ్‌లో వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులు
- ముందడుగు పడని గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం
- పడకేసిన ఎత్తిపోతల పథకాలు
- ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి కింద చివరి ఆయకట్టుకు అందని తుంగభద్ర జలాలు
- కన్నీళ్లే తప్ప నీళ్లందని దారుణ పరిస్థితిని ఎదుర్కొంటున్న పశ్చిమ ప్రాంతం
- ఉపాధి హామీ పథకం అమలులోనే వెనుకంజే
- ప్రతి ఏటా తప్పని 'సుగ్గి'
- నేడు ఓర్వకల్లులో పర్యటించనున్న సిఎం చంద్రబాబు పై ఆశలు

రాష్ట్రంలో జిల్లాల విభజన తర్వాత ఏర్పడిన కర్నూలు జిల్లా అన్ని రంగాల్లోనూ పూర్తిగా వెనుకబడి ఉంది. ఈ ప్రాంతంపై ప్రకృతి ప్రతి ఏటా కన్నెర్ర చేస్తూనే ఉంది. తుంగభద్రమ్మ పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్నా పంటల సాగుకు రైతు వరుణుడి దయపైనే వ్యవసాయం ఆధారపడాల్సిన పరిస్థితి. ఫలితంగా పచ్చి కరవు ఒకసారి, ఒట్టి కరవు ఒకసారి పశ్చిమ ప్రాంత రైతాంగంపై పడగ విప్పుతూనే ఉన్నాయి. దశాబ్దాలుగా ఇక్కడి రైతులు, రైతు కూలీలు పొట్ట చేత పట్టుకుని ప్రతి ఏటా దూర ప్రాంతాలకు సుగ్గి పేరుతో వలస వెళుతూనే ఉన్నారు. ఉపాధి హామీ పథకంతో వలసలకు బ్రేకులు వేస్తామని చెబుతున్నా కార్యక్షేత్రంలో మాత్రం పరిస్థితులు విభిన్నంగా ఉంటున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉంటున్న ప్రభుత్వాలు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత సమస్యలు పరిష్కరిస్తామంటూ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ హామీలిస్తున్నాయే తప్ప పరిష్కరిస్తున్న దాఖలాలైతే కనిపించడం లేదు. విభజిత కర్నూలు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అవసరమైన వనరులు అనేకం ఉన్నా వాటిని వినియోగించుకునేందుకు అవసరమైన కార్యాచరణ లేకపోవడమే ఈ ప్రాంతానికి శాపంగా మారింది. ఇటీవలి ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలుమార్లు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో పర్యటించారు. ఇప్పుడు మరోమారు నేడు కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని ఓర్వకల్లులో పర్యటించబోతున్నారు. ముందుగా పత్తికొండ నియోజకవర్గం పుచ్చకాయలమడలో ఆయన పర్యటన ఖరారైనా చివరి క్షణంలో దాన్ని ఓర్వకల్లుకు మార్చారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఓర్వకల్లు పారిశ్రామికవాడ అభివృద్ధికి 2,700 కోట్ల రూపాయలు కేటాయించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం జరిగినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న పింఛన్ల పంపిణీ కోసం కర్నూలు జిల్లాలో చంద్రబాబు పర్యటించబోతున్నారు. ఇక్కడి సమస్యలు ఆయనకు తెలియనివి కావు. అయినా సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయంటే ఇది ఇక్కడి ప్రజలకు శాపమా? లేక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కరవవుతోందా? అన్న ప్రశ్నలకు సమాధానం దొరకడం కష్టమే.

కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :

2లో

## ఓర్వకల్లుకు ముఖ్యమంత్రి

- వర్షం కారణంగా రద్దయిన పుచ్చకాయలమడ పర్యటన
- పింఛన్ల పంపిణీ చేపట్టనున్న చంద్రబాబు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేటి జిల్లా పర్యటనలో మార్పులు చోటు చేసుకున్నాయి. వాతావరణం అనుకూలించని కారణంగా పత్తికొండ నియోజకవర్గం పుచ్చ కాయలమడ గ్రామంలో జరగా ల్సిన కార్యక్రమాన్ని పాణ్యం

మిగతా 2లో

### శ్రీశైల జలాశయం నుంచి
# కొనసాగుతున్న నీటి విడుదల

- 10 గేట్ల ద్వారా సాగర్‌కు నీటి విడుదల
- ఇన్ ఫ్లో 3,29,203 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 3,48,024 క్యూసెక్కులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు నీటి విడుదల కొనసాగుతుంది. 10 గేట్ల ద్వారా 2,79,024 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.అలాగే రెండు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 68,654 క్యూసెక్కులు మొత్తంగా శ్రీశైల జలాశయం నుంచి సాగర్కు 3,48,024 క్యూసెక్కుల నీటిని వదిలారు.

మిగతా 2లో






# నీళ్లకు నిధులిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

తుంగభద్ర నదీ జలాలను ఈ ప్రాంతానికి మళ్ళించగలిగితే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. కర్నాటక నుండి కర్నూలు జిల్లా మీదుగా ప్రవహిస్తూ తుంగభద్ర నది దిగువ ప్రాంతాలకు ఉపయోగపడుతోందే తప్ప ఇక్కడి రైతాంగం కన్నీళ్లు తుడవలేక పోతోంది. తుంగభద్ర కుడి (హెచ్ఎల్సి), ఎడమ (ఎల్ఎల్సి) కాలువలకు నిక ర జలాల కేటాయింపున్నా కర్నాటకలో నాన్ ఆయకట్టు కారణంగా అవి అందక దయనీయమైన పరిస్థితి నెలకొంటోంది. ఎల్ఎల్సి చివరి ఆయకట్టుకు దశాబ్దాలుగా సాగునీరు అందడం లేదు. ఎగువ ప్రాంతాలకు అందుతున్నా పంట చేతికొచ్చే సమయానికి నీటికి అడ్డుకట్ట వేస్తున్నారు. ఫలితంగా పంటలు ఎండిపోతున్నాయి. ఇక, ఎల్ఎల్సి చివరి ఆయకట్టుకు నీరందని కారణంగా ఆ పరిస్థితిని నివారించేందుకు నిర్మించిన గురురాఘవేంద్ర ప్రాజెక్టు పనే చేయడం లేదు. తెదేపా హయాంలోనే దీన్ని నిర్మించారు. తాజాగా ఈ ప్రాజెక్టుకు చెందిన పలు ఎత్తిపోతల పథకాల్లో ఇంజన్లు, ఇతర సామాన్లను దొంగలు దోచుకెళ్లారు. ప్రభుత్వం సీరియస్గా స్పందిస్తే తప్ప గురురాఘవేంద్ర ప్రాజెక్టు ద్వారా తుంగభద్రమ్మ పంట పొలాలను స్పృషించడం అసాధ్యం అనడ ంలో సందేహం లేదు. ఇక, సుంకేసుల వద్ద 1.2 టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్ ఉన్నా అది కర్నూలు-కడప కాలువకు ఉపయోగపడేదే తప్ప పశ్చిమ ప్రాంత పంట పొలాలకు సాగునీటిని అందించేందుకు నిర్మించలేదు. కరవుకు చిరునామాగా ఉన్న ఆలూరు నియోజకవర్గంలో ప్రవహిస్తున్న వేదవతి నదీ జలాలను పశ్చిమ ప్రాంతానికి తరలించే అవకాశం ఉంది. అయినా అది పట్టాలెక్కించే ప్రభుత్వాలు కనిపించడం లేదు. ప్రతి ఏటా వరదల సమయంలో కృష్ణానదిలో కలిసిపోతున్న వందలాది టిఎంసిల తుంగభద్ర నదీ జలాలను కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి అందించేందుకు నీటిపారుదల రంగ నిపుణులు అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నా అధికారంలోకి వస్తున్న ప్రభుత్వాలేవీ వాటిని పట్టించుకోవడం లేదు. వేదవతి నది మీద ఎత్తిపోతల పథకం నిర్మించాలన్న ప్రతిపాదనలు దశాబ్దాలుగా ఉన్నా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం 2019లో ఎన్నికలకు ముందు ఆమోదించింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించలేకపోయింది. ఇప్పుడు మళ్లీ తెదేపా అధికారంలోకి వచ్చింది. అయినా వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల ఊసే ప్రభుత్వ పెద్దల మాటల్లో వినిపించడం లేదు. నూతనంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వేదవతి గురించి ఇప్పటి వరకు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఇక, బ్రిజేష్ ట్రైబ్యునల్ ఆర్డీఎస్ వద్ద కర్నూలు జిల్లాకు తుంగభద్ర జలాల్లో 4 టిఎంసిల నికర జలాలను కేటాయించేందుకు సూచనలు చేసింది. నికరజలాలను వినియోగించుకునేందుకు ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణానికి 2014లో అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం 2019 ఎన్నికలకు ముందు అనుమతులిచ్చింది. అయితే, గత ప్రభుత్వ హయంలో అవి ముందుకు సాగలేదు. మరి ఇప్పుడు దీనిపై ఈ ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తుందా? అన్నది తేలడం లేదు. ఇక, 2019 ఎన్నికలకు ముందు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి కూడా తెదేపా ప్రభుత్వం గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. తుంగభద్ర నదీ జలాల్లో కర్నూలు-కడప కాలువకు కేటాయించిన నికరజలాల్లో 20 టిఎంసిల నీటిని నిల్వ చేసుకునేందుకు వీలుగా గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంది. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్రెడ్డి గుండ్రేవుల గురించి నోరు విప్పలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కర్నూలులో జలదీక్ష చేసిన ఆయన తాము అధికారంలోకి వస్తే గుండ్రేవుల కడతామంటూ చేసిన హామీని తుంగలో తొక్కారు. ఈ మూడు ప్రాజెక్టులతో పాటు హెచ్ఎన్ఎస్ఎస్ నుండి పశ్చిమ ప్రాంతంలోని 68 చె రువులకు నీటిని నింపే పనులు కూడా పూర్తి చేయలేకపోయాయి ప్రభుత్వాలు. 120 చెరువులను నింపుతామని హామీ ఇచ్చిన తెదేపా, వైకాపా రెండూ దొందూ దొందే అని నిరూపించుకున్నాయి. వీటన్నింటిని పూర్తి చేయగలిగితేనే కరవు కాటకాలకు చిరునామాగా మారిన కర్నూలు జిల్లా ఎడారిగా మారకుండా ఆపడం ఎవరితోనూ అయ్యే పని కాదు.

తాజాగా అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం ఏ ప్రతిపాదన చేసినా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న ఈ తరుణంలోనైనా కర్నూలు జిల్లాను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. పోలవరం ప్రాజెక్టుకు వేలాది కోట్ల రూపాయలు మంజూరు చేయించుకున్న రాష్ట్ర ప్రభుత్వం... ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ అభివృద్ధికి 2,600 కోట్ల రూపాయలు మంజూరు చేయించుకున్న చంద్రబాబునాయుడు ఈ ప్రాంత సమస్యలపై దృష్టి సారిస్తే ఈ ఐదేళ్లలో సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం దొరకడం అంత కష్టమేమీ కాదు. మరి ఆయన ఎలాంటి ప్రకటన చేస్తారో చూడాలి.

## క్రీడలలో మంచి ప్రతిభ కనబరచిన ఎస్డిఆర్ స్కూల్ విద్యార్థులు

**కలెక్టర్ చేతుల మీదుగా ట్రోఫీ,ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్ డి ఆర్ స్కూల్ విద్యార్థులు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:**హాకీ మాంత్రికుడుధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకుని గత వారం రోజులుగా పట్టణంలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి శుక్రవారంఇండోర్ స్టేడియంలో కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా విద్యా శాఖాధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా టిడిపి కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్,డాక్టర్ జి.రవికృష్ణ, డి.ఎస్.డి. రాజు,జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్సెక్రటరీ,పీడీలు, హెచ్ఎంలు పాల్గొన్నారు. ఎస్డిఆర్ వరల్డ్ స్కూల్ విద్యార్థులు క్రికెట్ బాస్కెట్బాల్ పోటీలలో బాలురు, బాలికలు ప్రథమ స్థానము సాధించారు,వాలీబాల్ పోటీలలోమరియు ఫుట్బాల్ నందు బాలురు ద్వితీయస్థానముసాధించారు. వీరికి కలెక్టర్ చేతుల మీదుగా ట్రోఫీలు మరియు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్డిఆర్ వరల్డ్ స్కూల్ చైర్మన్ శనివారపు కొండారెడ్డి విద్యార్థులను, కోచ్లు నవీన్ ,సుజాత,తేజస్వీ మరియు కళాశాల ప్రిన్సిపాల్ విజయ శేఖర్ ను అభినందించారు.

## నూతన మెడికల్ కళాశాలలో సౌకర్యాలు మెరుగుపరుస్తాం

**– మెడికల్ కళాశాలను సందర్శించిన మంత్రి ఫరూక్**

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణంలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించే ఎంబిబిఎస్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోర్స్కు అవసరమయ్యే అన్ని పరికరాలు అందుబాటులోకి తీసుకుని వస్తామని రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం మెడికల్ కళాశాల ఆవరణంలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమం అనంతరం నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి మంత్రి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలలో అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీ ల్యాబ్లకు అవసరమయ్యే అన్ని పరికరాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఆర్ఓ ప్లాంట్, ఫర్నిచర్, ల్యాబ్ పరికరాలు, లెక్చరర్ గ్యాలరీ, హాస్టళ్లలో మౌళిక వసతుల కల్పన తదితర అంశాలపై నివేదికలు ఇవ్వాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆనంద్కుమార్ను మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ను, కళాశాల అధ్యాపకులను ఆదేశించారు. మెడికల్ కళాశాలకు రెండు కొత్త బస్సులు వచ్చాయని డ్రైవర్లు లేని కారణంగా నిరుపయోగంగా ఉన్నాయని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తేగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మెడికల్ కళబూశాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి, కలెక్టర్కు వివరించారు.



# ఓర్వకల్లుకు ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం ఓర్వకల్లుకు మార్చారు. ఓర్వకల్లు విమానాశ్రయానికి వచ్చే ఆయన ఓర్వకల్లు పట్టణంలోనే పింఛన్ల పంపిణీలో పాల్గొంటారు. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇటీవలే 2,700 కోట్ల రూపాయలు కే టాయించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. 2,600 ఎకరాల్లో పారిశ్రామిక వాడ అభివృద్ధి చేయనున్నారు. 33వేల ఎకరాల ప్రభుత్వ భూములున్న ఓర్వకల్లు పారిశ్రామికవాడ అభివృద్ధికి 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. అప్పట్లోనే పురుడు పోసుకున్న జైరాం ఇస్పాత్ పరిశ్రమ ఇప్పుడు ఉత్పత్తికి సిద్ధంగా ఉంది. అలాగే ఇక్కడ ఆసియాలోనే అతి పెద్దదైన సోలార్ ప్రాజెక్టును కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేశారు. రానున్న ఐదేళ్లలో ఓర్వకల్లు పారిశ్రామిక వాడ రూపురేఖలు మారతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. కేంద్రం నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చిన తర్వాత తొలిసారి ఓర్వకల్లులో పర్యటించబోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మరిన్ని వరాలిస్తారా? చూడాలి..

## భగవాన్ సత్యసాయి సేవలు మరువలేనివి

(మొదటి పేజీ తరువాయి)

మహనీయుడు అన్నారు. అనంతపురంలోని ఎన్నో గ్రామాలకు రక్షిత మంచినీటి అందించారన్నారు. సత్యసాయిబాబా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన బాటలో నడుస్తున్న శిష్య బృందం సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయిబాబా శిష్య బృందం, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశైల జలాశయం నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

కాగా జూరాల ప్రాజెక్టు నుండి శ్రీశైలానికి 3,29,203 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. దీంతో డ్యామ్ నీటిమట్టం 884.70 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 213.88 టీఎంసిలగా నమోదైంది. జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 30 వేల క్యూసెక్కులు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కులు, హెచ్ ఎన్ఎస్ఎస్ కు 1,505 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.గడచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో 15.532 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 16.710 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఉత్పత్తి చేశారు.

## శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి పల్లకీ సేవ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శ్రావణమాస శుక్రవారం సందర్భంగా వేద పండితులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజలు, పల్లకి సేవను ఘనంగా నిర్వహించి పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ అమ్మవారికి పల్లకిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరమ్మ, ఆలయ మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 3న మెగా జాబ్ మేళా– ఎన్ఎండి ఫిరోజ్




**పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫిరోజ్, అధికారులు**

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వచ్చే నెల 3వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 8 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రూ.12 వేలు నుంచి రూ.20 వేలు వరకు జీతం ఉంటుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగులు అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి శాఖ జిల్లా అధికారులు ప్రతాప్రెడ్డి, సుబ్బన్న, దూదేకుల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి పాజిటివ్ బాధ్యత చిన్నారులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన వహించిన కార్యక్రమానికి హెల్త్ చెకప్ మేనేజర్ రాజకుమార్, రెడ్క్రాస్ సొసైటీ సభ్యులు రాజకునాయక్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 50మంది చిన్నారులకు ప్రతినెల పౌష్టికాహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్నది అయినప్పటికీ రామకృష్ణారెడ్డి ముందుకు వచ్చి మూడేళ్ళ నుంచి ఆర్థిక సహాయం అందజేయడం గొప్ప విషయం అన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమవంతు సేవగా ఈకార్యక్రమంలో పాలుపంచుకుంటున్నామన్నారు. మరికొంతమంది సభ్యులు ముందుకు వచ్చి చిన్నారులకు సహాయ సహకారాలు అందించాలని వారు ఎదుగుదలకు తోడ్పాడు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




**పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి**

# సేంద్రీయ ఎరువులతో నాణ్యమైన ఉత్పత్తులు

**- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి**

**- వ్యవసాయ అధికారులు**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుంతకందాల గ్రామంలో ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సమక్ష్యంలో పొలం బడి కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు. పురుగు మందుల అవశేషాలు లేని నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేంద్రీయ ఎరువులు వాడి ఉత్పత్తి చేయవచ్చని అధికారులు తెలిపారు. ఏడిఏ, వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలని అన్నారు. రసాయన ఎరువుల కంటే సేంద్రీయ ఎరువులు వాడి ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. సేంద్రీయ ఎరువులు వాడితే పంట ఎక్కువ రోజులు నిల్వ ఉండటంతో పాటు పోషక పదార్థాలు నిల్వ ఉంటాయని తెలిపారు. వరి పంట మొదటి దశలో ఆకు ముడత, కాండం తొలుచు పురుగు నివారణకు వేప నూనె 2 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. వరి పొలాల గెట్లపై కంది మొక్కలు వేసుకోవాలని తెలిపారు. అధిక మోతాదులో పురుగు మందుల వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది అప్సర, అలీ, రామకృష్ణ, వెంకటశివ, స్వర్ణ, రూప, రైతులు మధుసుధన్‌రెడ్డి, సుదర్శనం, సుందరం, మల్లికార్జున, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఏడిఏ ఆంజనేయ, వ్యవసాయ సిబ్బంది

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు


పంచాయతీ కార్యదర్శిని సన్మానిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగం చేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఎంపీడీఓ మేరీ, జడ్పీటీసీ సుధాకర్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెన్నెల గార్డెన్‌లో ముసలిమడుగు గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి శెహిన్షా పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల, వీరాపురం, దుద్యాల, ముసలిమడుగు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిగా శెహిన్షా సుదీర్ఘ కాలం పని చేశారని అన్నారు. ప్రజలకు సేవలు చేసి ప్రజల మన్ననలు పొందినట్లు తెలిపారు. పని చేసే సమయంలో సమయపాలన పాటించి అధికారుల మన్ననలు పొందినట్లు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన శెహిన్షా మాట్లాడుతూ అందరి సహకారంతోనే తాను పని చేయడం జరిగిందని మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం శెహిన్షా దంపతులను దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, మాజీ మండల విద్యాధికారి శ్రీరాములు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

## పెన్షన్ల పంపిణీలో ప్రతి నాయకుడు పాల్గొనాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నేడు జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డు, గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉలిగెమ్మదేవి కుంభోత్సవం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** శ్రావణమాసంలో భాగంగా చివరి శుక్రవారం స్థానికంలో ఉలిగెమ్మ దేవి కుంభోత్సవ కార్యాక్రమాన్ని రజక కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న పెద్దబావి వద్ద గంగి పూజాను చేసి డప్పుల మేళాతాలాలతో గ్రామ పురవీధుల్లో కుంభోత్సవాన్దిన నిర్వహించారు.ఆనంతరం రజక వీధిలో దేవాలయంలో దేవికి ఆకులపూజా,మహామంగళారతి ప్రత్యేక పూజా నైవేద్యాలు సమర్పించి మోక్కుబడులు తీర్చుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.కార్యాక్రమంలో రజక సంఘం పెద్దలు,కులస్తులు హాజరైయ్యారు.


కుంభోతస్వాన్ని నిర్వహిస్తున్న భక్తులు

**కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా**

# ప్రత్యేక పూజలు

**జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ పవన్ కుమార్**

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సెప్టెంబర్ 2.న కావటంతో శుక్రవారం నుండి సెప్టెంబర్ 2 వరకు కర్నూలు పట్టణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బళ్లారి చౌరస్తాలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మరియు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు రాయలసీమ జోన్ కన్వీనర్ పవన్ కుమార్ మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ జోన్ కన్వీనర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి జన్మదినం సందర్భంగా కర్నూలు పట్టణంలో నాలుగు రోజులు పాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాంత పరిసరాలను శుభ్రం చేయటం జరుగుతుందన్నారు.ఆదివారం ఉదయం పది గంటల నుండి బ్లడ్ డొనేషన్ కార్యక్రమం గర్భిణులకు శ్రీమంతం వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు సోమవారం ఉదయం 7 గంటల నుండి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఒక కార్యక్రమంలో జనసేన కర్నూల్ నియోజకవర్గ పార్టీ ఐటి కోఆర్డినేటర్ అమర్ మరియు జనసేన పార్టీ నాయకులు రాజేష్ శ్రీకాంత్ హరి రవీంద్ర మౌలాలి సాయి రాము వెంకట్ సతీష్ వంశీ మరియు జనసైనికులు పాల్గొన్నారు.






## మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మోటార్ సైకిళ్ల దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు శుక్రవారం విలేకరులకు తెలిపారు. తెలిపిన వివరాల మేరకు ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిళ్ల దొంగతనాలకు సంబంధించి నమోదు అయినా కేసులను ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ వారి సిబ్బందితో కలిసి విచారణ వేగవంతం చేసి మండల పరిధిలోని సోమయాజుపల్లె గ్రామం దగ్గరలో బేతంచెర్ల క్రాస్ రోడ్డు వద్ద నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ కు చెందిన షేక్ మహమ్మద్ వలి వయసు 30 తండ్రి షేక్ సుల్తాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు మోటార్ సైకిల్లు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడని అతడి వద్ద నుంచి మొత్తం ఆరు మోటార్ వెహికళ్లను రికవరీ చేయడం జరిగిందని వాటి విలువ సుమారు రెండు లక్షల 80 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. కేసులను త్వరగా చేదించిన ఎస్సైని వారి సిబ్బందిని సిఐ అభినందించారు. మండలంలో ఎవరైనా బెల్ట్ షాపులు మట్కా నాటు సారా పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చెక్ పోస్ట్ దగ్గర లారీ ఢీకొని రవి అనే యువకుడికి రైటు కాలు విరిగినట్లు హైవే అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. విషయం తెలుసుకున్న హైవే పోలీస్ వారు అక్కడికి చేరుకొని హైవే అంబులెన్స్లో మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు. కేసు నమోదు సమాచారం తెలియాల్సి ఉంది.

## గొర్రె, మేక పిల్లలపై కుక్కల దాడి



**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గౌడుగల్లు గ్రామంలో శుక్రవారం గొర్రెలు, మేకల పిల్లలపై కుక్కలు దాడిచేశాయి. ఈ దాడుల్లో దాదాపుగా 20కిపైగా చనిపోయినట్లు గొర్రెల యజమాని పీకలబెట్ట మహేంద్ర తెలిపారు. ప్రతిరోజు గొర్రెలు మేపటానికి గొర్రెల మందను తీసుకెళ్ళడం జరిగిందన్నారు. అయితే వాటి పిల్లలను స్థావరం దగ్గరే విడిచిపోవడంతో అదునుచూసుకొని కుక్కలు వాటిపై దాడిచేశాయన్నారు. 20గొర్రె, మేకపిల్లలు అక్కడికక్కడే మృతిచెందడంతో దాదాపుగా 2లక్షల 50వేల రూపాయల ఆస్థినష్టం జరిగినట్లు బాధితుడు మహేంద్ర వాపోయారు. ప్రభుత్వం నుండి తమకు సహాయం అందజేయాలని కోరారు.

## పెద్దహొతూరులో ఒక ఇంట్లో దోపిడీ చేసిన దొంగలు

**60 వేలు నగదు,5 తులాల బంగారం, 40 తులాల వెండి అపహరణ**

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండల పరిధిలోని పెద్దహొతూరు గ్రామానికి చెందిన మాల తిక్కయ్య ఇంటిలో గత రాత్రి దొంగలు పడి 60 వేల నగదు,5తులాల బంగారం, 40 తులాల వెండిని దొంగలించుకుపోయినట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి వెళ్లగా ఉదయం చుట్టుపక్కల వారు బాధితుడి ఇంటి తలుపులు తెరచిన విషయాన్ని గుర్తించి వారికి సమాచారం అందించారు.భాదితులు ఆలూరు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.క్లూస్ టీమ్ ను పిలిపించి వేలిముద్రలను సేకరించారు.

## అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

**- ముగ్గురిపై కేసు నమోదు**

**కోసిగి మేజర్‌న్యూస్:** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వారిపై దాడులుచేసి పట్టుకున్నట్లు సెబ్ సిఐ మహబూబ్‌భాష తెలిపారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున కౌతాళం మండలం తిప్పలదొడ్డి గ్రామానికి చెందిన నరసింహులు, కాకంగారి జగదీష్, తలారి గంగన్న అనే ముగ్గురు బజాజ్ పల్సర్, బజాజ్ ఎక్సిడి, హోండా ట్విట్టర్ అనే స్కూటర్లపై 30బాక్సులను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో దాడుల్లో దాదాపుగా మూడు స్కూటర్లు, 30బాక్సులను పట్టుకున్నట్లు వారు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు. యస్ రమేష్‌బాబు, హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు, మధుసూదన్ ఉన్నారు.

## గొర్రెల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గడివేముల, మేజర్ న్యూస్:** మండలం లోని గడిగేరేవుల గ్రామంలో శ్రీవసుదేవ గొర్రెల సంఘం కమిటీ లో నూతనంగా అదెక్షులను ఎన్నుకోవడం జరిగినది గౌర అధ్యక్షునిగా నగిరి సంజీవ రాయుడు అధ్యక్షుడుగా చింతల వెంకటరమణ ఉపాధ్యక్షుడుగా మిద్దె శ్రీనివాసులు, సెక్రెటరీ గోద ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా చింతల నారాయణ ,జీడి శ్రీనివాసులు వి.రమేష్ ,చింతలన్నగారి వెంకటరమణ గొర్రెల సంగం సభ్యులు గా జి.శ్రీనివాసులు. చింతల.కృష్ణుడు చినతల వెంకటేశ్వర్లు నగిరి శేషు, సంగెం సుధాకర్. గోధ నాగేశ్వరరావు , వెటర్నరీ డాక్టర్ పావని,ఎన్నికల అధికారి. బాబా పక్రుద్దీన్ పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో టీడీపీ నాయకులు పాల్గొనాలి


మాట్లాడుతున్న తిరుపాల్‌నాయుడు, వెంకట్రామచౌదరి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పింఛన్ల లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి సచివాలయం ఉద్యోగులతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని టీడీపీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరామచౌదరిలు అన్నారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొనాలన్నారు. మండలంలో మొత్తం 7,668మంది పింఛన్ల లబ్ధిదారులకు రూ.3,24,53,500లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్ లబ్దిదారులకు రూ.4వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు
# ఎస్‌జె అకాడమీ క్రీడాకారులు ఎంపిక


క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎస్‌జె అకాడమీ క్రీడాకారులు ఎంపికయ్యారు. నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో అకాడమీ క్రీడాకారులు ఇబ్రహీం, సురేంద్ర ప్రతిభ చాటారు. దీంతో ఈ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరక శుక్రవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లు క్రీడాకారులను అభినందించారు.

## విద్యార్థి తండ్రి మరణిస్తే స్నేహితులు మేమున్నామంటూ ప్రోత్సాహం


క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**ఆలూరు, మేజర్‌న్యూస్** ఆలూరు మండల పరిధిలోని అరికెర అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న చంద్ర శేఖర్ అనే విద్యార్థి తండ్రి సిద్ధప్ప గుండెపోటుతో అకాల మరణం చెందడంతో విద్యార్థి పాఠశాలలో చదువుకోవడానికి స్థోమత లేక చదువును ఆపేద్దాం అనుకున్న సమయంలో తోటి విద్యార్థులు తండ్రి లేకున్నా స్నేహితులుగా మేమున్నాం అంటూ తమకు తోచినంత అందించి 5500 రూపాయలు విద్యార్థి చంద్రశేఖర్ కు ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అందించారు. అలాగే ఉపాధ్యాయులు నరసింహులు కూడా తమకు తోచిన సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్న తనం నుండి సేవాభావం అలవాటు చేసుకోవాలని తండ్రి చనిపోయి చదువుకోవడానికి ఆర్థిక స్థోమత లేక భాదపడుతున్న చంద్రశేఖర్ కు తోటి విద్యార్థులు అండగా నిలవడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్‌కు
# కేంద్రం ఆమోదించడం శుభ పరిణామం

### – పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్‌కు కేంద్రం ఆమోదించడం శుభ పరిణామమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలోని తన నివాసంలో ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చారని, చంద్రబాబునాయుడు కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్‌లో సోలార్ పవర్‌పార్క్, ఎయిర్‌పోర్టు, జయరాజు ఉక్కు పరిశ్రమ, డీఆర్‌డీవో ఇలా ఎన్నో పరిశ్రమలు తీసుకవచ్చారన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతసేపు ఉన్న ఈ పరిశ్రమలకు అడుగులు ముందుకు వెళ్లలేదన్నారు. ఎక్కడా ఎంత కబ్జా చేద్దామా అని ప్రయత్నించారే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పారిశ్రామికంగా మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ముఖ్యంగా పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లుపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. చెప్పిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఓర్వకల్లుకు ప్రత్యేక నిధులు తీసుకవచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా 45వేలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉందన్నారు. మన పాణ్యం నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతసురేష్, బీజేపీ నాయకులు గంగాధర్, నంద్యాల మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

# పర్యావరణ మనుగడతోనే మానవ మనుగడ

### – వనమహోత్సవంలో ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



మొక్క నాటి నీరు పోస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ ముడిడి ఉందని, అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలిగించడం విజ్ఞత అనిపించుకోదని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ చెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమానికి భారతప్రభుత్వం పిలుపునిస్తే వన మహోత్సవాల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి వరకు విస్తరిస్తోందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరగడం సంతోషకరమన్నారు. పుట్టినప్పటి నుంచి తుది శ్వాస వరకు మానవ జీవితం ప్రకృతితోనే ముడిపడి ఉన్న కారణంగా ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లాలో వన మహోత్సవానికి ప్రభుత్వం రాయలసీమ విశ్వవిద్యాలయాన్ని వేదికగా ఎన్నుకోవడం పట్ల వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు తారలకు సమతులమైన ప్రకృతిని అందించడం మనందరి బాధ్యతగా గుర్తించాలని వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య పివి.సుందరా నంద్ అభిప్రాయపడ్డారు. అనంతరం పర్యావరణ పరిరక్షణను తెలియజేసే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రీసెర్చ్ డైరక్టర్ ఆచార్య విశ్వనాథరెడ్డి, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ విజయ్‌కుమార్, జిల్లా అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలను
# సమిష్టిగా తీసుకోవాలి

- మెడికల్ కళాశాలలో 75వ వన మహోత్సవం
- న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలను సమిష్టిగా తీసుకోవాలి


మొక్కలు నాటిన అనంతరం మొక్కలకు నీటిని పోస్తున్న మంత్రి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలను సమిష్టిగా తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. శుక్రవారం నూనెపల్లెలోని నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాల ఆవరణంలో నిర్వహించిన 75వ వన మహోత్సవ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారులు రామకృష్ణ, బిఎన్ఎన్ మూర్తి, అటవీ శాఖ డిడి అనురాగ్ మీనా, డిఎఫ్ఓ శివశంకర్‌రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆనంద్‌కుమార్, 21వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత సమిష్టిగా తీసుకోవాలని సూచించారు. 1984లో కూడా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టారన్నారు. 1995, 96లో తాను మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రతి శనివారం శ్రమదానం పేరిట పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భారతదేశ ఖనిజ సంపద కాపాడేందుకు 1971లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఐఎఫ్ఎస్‌ను ఏర్పాటు చేసి పార్లమెంట్‌లో జిఓ తీసుకుని వచ్చారన్నారు. అటవీ ప్రాంతంలో రాక్ ఫిల్లింగ్ డ్యాం ఏర్పాటు చేసేందుకు అన్వేషించామన్నారు. ప్రాచీన కాలంలో అశోకుడు రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటించారని అదే తరహాలో అవకాశం ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి సంరక్షణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లాలో 9.64 లక్షల హెక్టార్ల భూమి ఉందని అందులో 3.14లక్షల హెక్టార్లలో 32.8శాతం పర్యావరణ సంబంధమైన అటవీ భూములు విస్తీర్ణం ఉండి మన నంద్యాల జిల్లా అదృష్టం చేసుకుందన్నారు. గత సంవత్సరం భూగర్భ జలాల నీటిమట్టం దిగువకు పోవడం వల్ల నీటి కొరత ఏర్పడిన 11 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించి జిల్లాలో వాటర్ టేబుల్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు వనంలా పెంచితే భూగర్భ జలాలు పెరిగి ప్రకృతి జీవవైవిధ్యంలో సమతుల్యత ఉంటుందన్నారు. మొక్కలు నాటడం కార్తీక పౌర్ణమి వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని ఆమె తెలిపారు. మెడికల్ కళాశాల ఆవరణంలో 1500 మొక్కలు నాటేందుకు లక్ష్యం పెట్టుకున్నారన్నారు. చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారులు రామకృష్ణ, మూర్తిలు మాట్లాడుతూ 1950 నుంచి వన మహోత్సవం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి 33శాతం అడవుల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రాథమిక హక్కుగా స్వీకరించాలని పేర్కొన్నట్లు తెలిపారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఆర్డీవో మల్లికార్జునరెడ్డి, సబ్ డిఎఫ్ఓ సూర్యచంద్రరాజు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు ప్రవీణ్‌కుమార్, సుబ్బరాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలకు మట్టిని వేస్తున్న కలెక్టర్ రాజకుమారి


అటవీ శాఖ స్టాళ్ళను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్

# ఏ పరిశ్రమకు మా భూములు ఇవ్వం

- గ్రామ రైతు సంఘం నాయకులు
- గ్రీన్ కో కంపెనీ వారు సోలార్ పరిశ్రమ ఏర్పాటు చేయడం ఇకనైనా మానుకోవాలి
- భూమిసర్వే కోసం వచ్చిన అధికారులను అడ్డుకున్న రైతులు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మా గ్రామంలో ఎటువంటి పరిశ్రమను ఏర్పాటు చేయవద్దని ఏ పరిశ్రమకు మా గ్రామంలో భూములను ఇవ్వమని మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం భూమి సర్వే చేయడానికి వచ్చిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆర్డిఓ ఆఫీస్ సుబ్బారెడ్డి మండల సర్వేయర్ జయరాంను వీఆర్వో రెవెన్యూ సిబ్బందిని గ్రామ రైతులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో గ్రీన్ కో సోలార్ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు 2600 ఎకరాలు కావాలంటూ జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు అందుకు సర్వే చేయడానికి సర్వే డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు శుక్రవారం గ్రామానికి వెళ్లగా గ్రామస్తులు పెద్ద ఎత్తున వారిని అడ్డుకొని మా గ్రామానికి ఎటువంటి పరిశ్రమ అవసరం లేదు మా భూములు ఇవ్వమని అన్నారు. సర్వే అధికారులు గ్రామస్తులతో సర్వే చేయడానికి మాత్రమే వచ్చామని వారు తెలుపగా అందుకు గ్రామస్తులు ఒప్పుకోలేదు. గత ప్రభుత్వంలోనే ఈ సమస్యపై గ్రామమంతా గ్రామసభలో మా ఊరికి సోలార్ పరిశ్రమ వద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపామని ఇప్పుడు ప్రభుత్వం మరి కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మళ్లీ గ్రీన్ కో కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని తక్షణమే గ్రామంలో సోలార్ పరిశ్రమ ఏర్పాటును విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం నాయకులు గొల్ల రామకృష్ణ టీ మహబూబ్ బాషా కొండల ఎల్లరాముడు నెరిగల వెంకటరమణ బెల్లం సురేష్ రెడ్డి హజం బేగ్ సర్దార్ బెగ్ అలీ షేర్ గొల్ల సూరీడు ఉయ్యాలవాడ గ్రామ రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హాకీలో సత్తా చాటిన సంత జుటూరు విద్యార్థులు

- జాతీయ క్రీడా దినోత్సవంలో సత్తా చాటి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ట్రోఫీ
- వ్యాయామ ఉపాధ్యాయుడిని సన్మానించిన లాయర్ కృష్ణారెడ్డి



**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఎస్పీజీ మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో బండి ఆత్మకూరు మండలం సంత జుటూరు జిల్లా పరిషత్ హైస్కూలు బాలికలు , బాలురు లు జట్టు సత్తా చాటారు.హాకీలో బాలికల జట్టు ప్రథమ విజేతగా నిలవగా, బాలుర జట్టు రెండవ స్థానంలో నిలిచింది.గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ బి.రాజకుమారి చేతుల మీదుగా ట్రోఫీ,ప్రశంసా పత్రాలను అందజేశారు. శుక్రవారం స్థానిక హైస్కూల్లో విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెలగల రామచంద్రుడు,లాయర్ కృష్ణారెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ జీవన్ కుమార్,వెలగల తిరుపాలు పాల్గొన్నారు.లాయర్ కృష్ణారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేష్ లను గ్రామ సర్పంచ్ విద్యా కమిటీ చైర్మన్ తో కలిసి ఘనంగా సన్మానించారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో సంతజుటూరు విద్యార్థులు విజేతగా నిలిచి ట్రోఫీ అందుకోవడం సంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** భవిష్యత్ తరాల మేలు కోసం సామాజిక బాధ్యతగా ప్రతి ఒకరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజర్ అధికారి నాసిర్ ఝా తెలిపారు. 11వ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ నాసిర్ ఝా మాట్లాడుతూ చెట్లను నాటి వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని,చెట్ల నరికివేతను అడ్డుకోవాలని విద్యార్థులకు సూచించారు. అటవీ వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని కాలుష్య నివారణకు పాటుపడాలని కోరారు.పేపర్ వినియోగాన్ని తగ్గించుకొని అటవీ సంపదని కాపాడాలన్నారు.అనంతరం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వెంకట నారాయణ, బండి ఆత్మకూరు సర్పంచ్ సంధ్య ,జి సి పాలెం ఉప సర్పంచ్ చిన్న లింగారెడ్డి తో కలిసి మొక్కలు నాటారు.వీరితో పాటు డిప్యూటీ రేంజర్ అధికారి నాగేంద్ర నాయక్,సీనియర్ అసిస్టెంట్ చంద్ర శేఖర్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తేజ,ఎఫ్ బిఓ లు రమణ,హైమావతి,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాతో మహిళ మృతి

**కొనసాగుతున్న చికిత్సలు**
**కొత్తగా ఆరు కేసులు నమోదు**
**గ్రామాన్ని సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ**





**పాములపాడు, మేజర్‌న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో డయేరియా సోకి బోయ లక్ష్మీదేవి దేవి (70) అనే మహిళ శుక్రవారం మృతి చెందింది ఉదయం వాంతులు విరేచనాలు ఎక్కువ కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు అయితే అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. శుక్రవారం కొత్తగా ఆరు కేసులు నమోదు అయినది మండల వైద్యాధికారి నాగలక్ష్మి దేవి చెప్పారు జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంతారావు నాయక్, ఆర్డీవో దాసు, ఎంపీడీవో గోపికృష్ణ, ఎమ్మార్వో సుభద్రమ్మ, ఆర్డబ్ల్యూఎస్,



అధికారులు తాగునీరు కలుషితమైందని భావిస్తున్నాన బోరు ఉన్న పరిసర ప్రాంతాలను పరిశీలించారు ప్రజలకు వాంతులు విరేచనాలు గల కారణాలు అధికారులు పరిశీలిస్తున్నారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని నిలువ ఉంచిన ఆహారాన్ని చూపించరాదని ఎప్పటికప్పుడు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారు నంద్యాల కర్నూలు ఆత్మకూరు స్థానిక సచివాలయం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారని మరో రెండు రోజుల్లో పూర్తిగా అదుపులోకి వస్తుందని వైద్యులు తెలిపారు గ్రామంలో పరిశుభ్రతపై పంచాయతీ అధికారులు నిమగ్నమై ఉన్నారు గ్రామంలోని బోరు బావుల నీటిని ల్యాబ్ కు పంపించినట్లు అధికారులు తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ రెవెన్యూ అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎయిర్ పోర్టులో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శనివారం కర్నూలు జిల్లాకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా ఓర్వకల్లు ఎయిర్పోర్టులో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని విధులు నిర్వహించే పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు పోలీస్ జాగీలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు సలహాలు చేశారు. ఆయనతోపాటు ఎయిర్ పోర్ట్ ఇంటెలిజెన్స్ అధికారులు ఏర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ డీఎస్పీలు జె బాబు ప్రసాద్ కృష్ణమోహన్ శ్రీనివాసరావు సిఐలు ప్రసాద్ చంద్రబాబు నాయుడు ఎస్సైలు మల్లికార్జున సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

**పొలంబడి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి**



**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్:** వ పంటల సాగులో మేలైన యాజమాన్యపద్ధతులు పాటించి, తక్కువపెట్టుబడితో అధికదిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ తెలిపారు.శుక్రవారం మండలంలోని పొలంబడి కార్యక్రమంలో ఎడిఏ రాజశేఖర్,మండల వ్యవసాయ అధికారి స్వాతి తో కలిసి పాల్గొన్నారు.అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ మాట్లాడుతూ భూ పరీక్షలు ఆధారంగా తగిన మోతాదులో ఫర్టిలైజర్స్ వాడాలని, కాంప్లెక్స్ ఎరువులు వాడకం ద్వారా వరి పేరు వేర్లు కుళ్లి దిగుబడి తగ్గుతుందని రైతులకు సూచించారు.పంట మార్పిడి చేసుకోవాలని,పొలాల గట్లపైన కందులు,కూరగాయ మొక్కలు పెంచాలని రైతులకు సూచించారు.అనంతరం వ్యవసాయ సిబ్బందితో ఈ పంట నమోదు, కౌలు కార్డు, ఫర్టిలైజర్స్ స్టాక్ రిజిస్టర్ పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఇఓలు సునంద, స్వరూప, వి.ఏ.ఓలు అయేషా, మంజుల, సుహాసిని, సామ్రాట్, అశోక్, మురళీ, నాగరాజు, పార్ధు తదితరులు పాల్గొన్నారు

# నల్లమల్ల చెంచు గిరిజనులకు సంక్షేమ ఫలాలు



**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఆదివాసి మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్లమల్లలో నివసించే చెంచు గిరిజనుల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎంపిడిఓ వాసుదేవ గుప్తా , ఏపీఓ నాగార్జున లు తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని నారాపురెడ్డి కుంట నెమళ్ళకుంట, నాయిని చెరువు చెంచుగూడెంలో చెంచు గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గూడెంలో ఉన్న చెంచు గిరిజనుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను నల్లమల్లలో నివసించే ఆదివాసీలకు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు చెంచు గిరిజనుల కు విద్య ఉపాధి వైద్యం మరియు స్వశక్తిగా అభివృద్ధి చెందేందుకు ఐటిడిఏ ఆధ్వర్యంలో సబ్సిడీ రుణాలు అందిస్తూ ఎన్ఆర్ఈజీఎస్ క్రింద ఉపాధి హామీ పనులు కల్పించే విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని వివరించారు. ఆర్థికంగా ఎదగడానికి ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటలు పెంపకం ఉపయోగపడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో జి సి పాలెం వైస్ సర్పంచ్ లింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 31 ఆగస్టు 2024

# మాకు న్యాయం చేయండి



మాట్లాడుతున్న బాధితులు సుగురు నాగేష్

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్‌న్యూస్ :** ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ లో తాను 25 ఏళ్ల క్రితం తీసుకున్న రుణాన్ని వడ్డీ తగ్గిస్తానని నమ్మించి డబ్బులు తీసుకొని మోసం చేశారని భాదితుతుడు సుగురు నాగేష్, పాండులు ఆరోపించారు. శుక్రవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకులో నా అవసరాలకు రుణం తీసుకున్నానని, అయితే ఆ రుణంకు సంబందించిన తాను మధ్యలో కట్టకపోవడంతో వడ్డీ పెరిగిందన్నారు. టౌన్ బ్యాంకు మజీ చైర్మన్ కొమ్ము రాజశేఖర్ ను ఆశ్రయించడం జరిగిందన్నారు. మధ్యవర్తిగా దారల శ్రీను అనే వ్యక్తి తన వద్దకు వచ్చి మీరు తీసుకున్న రుణానికి సంబంధించిన వన్ టైం సెటిల్మెంట్ చేయిస్తానని నమ్మించాడని తెలిపారు. ఇందుకు తన వద్దనుండి రెండు లక్షల 80 వేలు నగదును తీసుకున్నాడని తెలిపారు. తన వద్ద నుండి తీసుకున్న నగదు బ్యాంకులో డిపాజిట్ కూడా చేయలేదని బాధితులు తెలిపారు. ఐదేళ్లు అవుతున్న నా దగ్గర నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకుండా, మరోపక్క టౌన్ బ్యాంకులో తాను తీసుకున్న రుణానికి సంబంధించిన వడ్డీ కూడా పెరిగిందని తెలిపారు. మాజీటోన్‌బ్యాంక్‌చైర్మన్,అలాగేమధ్యవర్తిగావచ్చినవ్యక్తిఅసలు పట్టించుకోవడంలేదని, గతంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి దృష్టి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది బాధితుడు తెలిపారు. మలాంటి పేద ప్రజలకు తగు న్యాయం చేయాలని భాదితులు కోరారు.

# వైకాపా నాయకుడి గోదాములో సోదాలు

**-పట్టుబడిన ఆటో పోలీస్ స్టేషన్ కు తరలింపు -గోడౌన్ ను సీజ్ చేసిన అధికారులు**



పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఆటో

**ప్యాపిలి, మేజర్ న్యూస్ :** ప్యాపిలి పట్టణ సమీపంలో వెంగళం పల్లె వెళ్లే రహదారిలో ఓ వైకాపా నాయకుడు సంబంధించి ఫ్యాక్టరీ ఉంది. ఈ ఫ్యాక్టరీ లోపల ఉన్న గోడౌన్ ను రాయలచెరువు చెందిన విక్రమ్ అనే వ్యక్తి గత ప్రభుత్వం నుంచి లీజుకి తీసుకొని బయో ఎరువుల రసాయనాలు తయారు చేస్తున్నట్లువిమర్శలు వ్యక్తమవుతున్నాయి. గురువారం రాత్రి సీఐ వెంకటరామిరెడ్డి తనిఖీ చేపట్టగా ఆటోలో అనుమానాస్పదంగా తీసుకెళ్తున్న బయో ఎరువుల ప్యాకెట్లు, ట్రయ్ కంటనల్ పదార్థాలు ఉన్నట్లు తెలుస్తుంది. అనుమానస్పదంగా ఉండడంతో పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఇందుకు సంబంధించిన పత్రాలను తీసుకురావాలని సంబంధిత గోడౌన్ నిర్వాహకుడికి ఆదేశించారు.

## వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీని అకస్మీకంగా తనిఖీ..డిఎల్పిఓ తిమ్మక్క



రికార్డులు సరిగ్గా లేవని జూనియర్ అసిస్టెంట్ను మందలిస్తున్న డిఎల్పిఓ

**వెల్దుర్తి ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మేజర్ గ్రామపంచాయతీని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారిని తిమ్మక్క ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయానికి సంబంధించిన హౌస్ టాక్స్ , మరికొన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. సక్రమంగా రికార్డులు లేవని జూనియర్ అసిస్టెంట్ ను మందలించారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. త్రాగునీటి సమస్య తలేత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరం ఉన్నత పాఠశాలకు మూడవసారి వరించిన క్రీడా ప్రతిభా అవార్డు



కలెక్టర్ చేతులమీదుగా క్రీడా ప్రతిభా అవార్డు అందుకుంటున్న హెచ్.ఎం ఆదిలక్ష్మమ్మ, పి.డి శ్రీధర్‌లు

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** 2023 - 2024 సంవత్సరానికిగాను మండల పరిధిలోని భాగ్యనగరం ఉన్నత పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డు లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఆదిలక్ష్మమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు నాల్గవస్థానం లభించిందని నంద్యాల జిల్లాలో ఉన్న ఐదు పాఠశాలల్లో భాగ్యనగరం ఉన్నత పాఠశాలకు నాల్గవస్థానం లభించినట్లు ఆమె తెలిపారు. గురువారం నంద్యాల జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన క్రీడా దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి మరియు డి.ఈ.వొ సుధాకర్ రెడ్డి గారి చేతులమీదుగా వరుసగా మూడవసారి క్రీడా ప్రతిభా అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు సురేంద్రా రెడ్డి మరియు అమరసింహా రెడ్డి పాల్గొని ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మమ్మ మరియు పి.డి ఎల్ శ్రీధర్‌లు ఘనంగా సన్మానించారు. అలాగే క్రీడా ప్రతిభా అవార్డు రావడానికి కారకులైన క్రీడాకారులను ప్రత్యేక బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మమ్మ , ఉపాధ్యాయులు ఓబులేసు, గంగాధర్, నాగరాజు, సురేష్ బాబు, లక్ష్మి ఈశ్వరమ్మ, వహిదా మరియు మధు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించాలంటూ యుటిఎఫ్ ఉపాధ్యాయుల నిరసన



తహసిల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేస్తూ యుపిఎస్ లాంటి అంకెల గారడి చేసే పెన్షన్ స్కీమ్ వద్దని పాత పెన్షన్ పునరుద్ధరించాలని నినదిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాహసిల్దార్ రత్న కుమారికి వినతి పత్రం అందజేసి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామానంద కిషోర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఐజయ్యలు మాట్లాడుతూ పాత పెన్షన్ కావాలనిగత20 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేసిన ఫలితంగా కొన్ని రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ను తెచ్చి సిపిఎస్ కంటే మెరుగైనదని నమ్మబలికిందన్నారు. అయితే ఉద్యోగ, ఉపాధ్యాయులు జిపిఎస్ ను తిరస్కరించారన్నారు ఈ జిపిఎస్ కి మరో రూపంలో ఉన్న యుపిఎస్ ను కేంద్ర క్యాబినెట్ ఈనెల 22న ఆమోదించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చని సూచన చేసిందన్నారు. పాత పెన్షన్‌కు ఎక్కడ పోలిక లేని ఉద్యోగ, ఉపాధ్యాయులకు లాభం లేని యుపిఎస్ ను రద్దు చేయాలని యుటిఎఫ్ గా తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా ఏకికృత పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు శివారెడ్డి, యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు,యుటిఎఫ్ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీధర్,రహీం, వెంకటేష్, ప్రసన్న కుమార్, చెన్నయ్య, వెంకీ, శ్రీను, సురేంద్ర,హరినాయక్,శివప్రసాద్,లింగప్ప పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటుకై సింగిల్ విండో విధానం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల ఏర్పాటు కోసం సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకొచ్చింది. గతంలో ప్రజలు మండపాలు ఏర్పాటు చేయాలంటే ఆయా శాఖల వద్ద నిరభ్యంతర పత్రం కోసం కార్యాలయాల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం ప్రవేశపెట్టింది. ప్రజలు గణేష్‌ఉత్సవ్.నెట్ అనే వెబ్‌సైట్‌లో గణేష్ మండపం వివరాలను నమోదు చేసి ధరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ధరఖాస్తు ఆయా పోలీసు స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓకు వెళ్తుంది. ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలోని బృందాలు మండపం ఏర్పాటు చేయు ప్రదేశంను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ వాటిని పరిశీలించి నిర భ్యంతర పత్రాన్ని అందజేస్తారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పలు సూచనలు చేశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక చవితి మండపాల వద్ద ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగించరాదని, ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలని, నిమజ్జన సమయంలో బాణాసంచా ఉపయోగించరాదని, తదితర సూచనలు చేశారు.

# పార్టీలకతీతంగా మండల అభివృద్ధికి కృషి :ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు రాజకీయాలు ఎన్నికలు జరిగేటప్పుడు వారి వారి పార్టీ కోసం చూసుకోవాలి తప్ప అభివృద్ధి విషయానికొస్తే పార్టీలకు అతీతంగా మండలమును అభివృద్ధి చేదామని ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం భవనంలో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు వీరభద్రుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా 16 శాఖల అధికారులచే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించిన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చేందుకు ప్రభుత్వం అడుగులు ముందుకేస్తుందని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు ప్రభుత్వం అడుగులేస్తుందన్నారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి రూ.2 కోట్ల50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసింది అన్నారు. ఈ నిధులు గ్రామాల వారిగా అవసరాల నిమిత్తంఅభివృద్ధి చేసేందుకు ఖర్చు చేయాలని సూచించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా త్రాగునీటి యోద్దట లేకుండా చూడాలన్నారు గతంలో వేసిన అంచనాలను కాకుండా ఇప్పుడు అంచనాలు మార్చాలని ప్రతి ఇంటికి త్రా గునీరు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అందుకు తగ్గట్టుగా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు కూడా పారదర్శకంగా పనిచేయాలని అప్పుడే మండలం అభివృద్ధి చెందుతుందన్నారు. డి.వనిపెంట సర్పంచ్ బాలిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఓ జితాండాలో త్రాగునీటి ఎద్దడి ఉందని, అందుకు తగ్గట్టుగాట్యాంకు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రతిపాదనలో ఉందని తప్పనిసరిగా త్రాగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారు.గ్రామాలలో పారిశుద్ధ్యం, లోపం లేకుండాచూడాలన్నారు. ప్రజల ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వము శానిటేషన్ను ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తే కచ్చితంగా డ్రైనేజీ కాలువ ఉండేలాగా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులే అన్నారు. ప్రతిరైతు, ప్రతి కౌలు రైతు ఇచ్చిన పంట నమోదు చేయించుకోవాలని, అందుకు భూమి యజమాని పౌలు రైతుకు అగ్రిమెంట్ ఇవ్వాలన్నారు. అగ్రిమెంటు ఏడాది కాలమే చెల్లుబాటు అవుతుందని, ఇది శాశ్వతం కాదని భూమి యజమానులు ఎవరు బాధపడవ రాదన్నారు. కౌలు రైతులు సాగు చేసి పంట నష్టం జరిగితే కౌలు పత్రం లేకుంటే పంట నష్ట పరిహారం రాదని కావున భూమి యజమానులు సహకరించేవిధంగా సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేసీ కెనాల్ తెలుగు గంగ నీరు సమృద్ధిగా వస్తుందని కావున రైతులు వరి సాగు చేసేందుకు అనుమతి ఉంటే రైతులు సాగు చేసుకోవాలని తెలిపారు. కాలువలకు నీరు సమృద్ధిగా తెప్పించే బాధ్యత




తీసుకుంటానన్నారు. మండలంలోని సర్పంచులు ఎంపిటిసిలు అభివృద్ధి కోసం పని చేయాలని, గత ప్రభుత్వంలో లాగా నిధులు కొరత ఈ ప్రభుత్వానికి ఉండదన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు నేరుగా సర్పంచ్ల ఖాతాలో జమవుతాయన్నారు. ఈ నిధులతో పాటు ఎమ్మెల్యే గ్రాంట్ కూడా విడుదలవుతాదని మొన్న ఎక్కడ అభివృద్ధికి కుంటు లేకుండా అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు. ప్రజా సమస్యలు అధికారులు ఎప్పటికప్పుడు తీర్చాలన్నారు. శాకాలవారీగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. విద్యుత్తు స్తంభాలకు వైర్లు చాలా పురాతనమైనవిని అలాంటి వైర్లు మార్చాలని ఏఈని ఆదేశించారు. పశువులకు సీజనల్ వ్యాధుల ప్రబలకుండాజాగ్రత్తవహించాలన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో గోకుల షెడ్ల మంజూరైన వాటికి వైఎస్ఆర్ ప్రభుత్వంలో అన్నిటికి నిధులు వచ్చాయని అధికారులు, ఈ ప్రభుత్వంలో మండలానికి 21 గోకుల షెడ్లు అయ్యాయని, ఇప్పటికే వంద దరఖాస్తులు వచ్చాయని పశువైద్యాధికారి సాయిబాబా తెలపడంతో ప్రభుత్వం 100 గోకుల షెడ్లను ఇచ్చే విధంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లామని 100 షెడ్లు మంజూరయ్యే విధంగా చూస్తానని ఆమె తెలిపారు. మండలంలో పనిచేసే అధికారాల మధ్య ఉండే భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. మండలంలో ఉండే ప్రజాప్రతినిధులు మండలఅభివృద్ధికోసంపార్టీలకు పనిచేద్దామని కోరారు. ఈ సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా, ఉంది సభ్యులు ఎవరు మాట్లాడకపోవడం కొసమెరుపు.. ఈ సమావేశంలో ఎంపీడీవో మహమ్మద్ దవల, తహసిల్దార్ రవికుమార్ ,ఈ డి ఏ వరప్రసాద్ ,మండల విస్తరణాధికారి తాహెర్ హుస్సేన్ మండల ఉపాధ్యక్షులు ముల్లా మహమ్మద్ రఫీ, పిట్టి ఆశీర్వదమ్మ ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి, నరసింహుడు, వరికుటి వెంకటరాముడుఎద్దులరాజేశ్వరి,వెంకటలక్ష్మి,ఫయాజ్, బేబమ్మ, బుడియన్ శివమ్మ, చీపాటి సంజీవ రాయుడు బంగారు షరీఫ్, మాలి భాష అధికారులు కొండారెడ్డి షాజహాన్, జగ్గయ్య, షఫీవుల్లా, అనురాధ, న్యాంతుల్లా నిర్మల, దానం, నాగమ్మ ఇతరశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డను అభివృద్ధి చేసింది భూమా కుటుంబమే

**ఆరోపణలు చేయడం కాదు రుజువులు చూపించాలి..తెదేపా డిమాండ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డను అభివృద్ధి చేసింది భూమా కుటుంబమేననివైకాపా నాయకులు ఆరోపణలు చేయడం కాదు రుజువులు చూపించాలని వైకాపా నాయకులకు తెదేపా నాయకులు హితవు పలికారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా తదితర టిడిపి నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియను వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి ఆరోపణలు చేశారని ఆయనకు వైకాపాలో ఏ అర్హత ఉందో చెప్పాలన్నారు. ఎటువంటి క్యాడర్ లేని నీవు మా ఎమ్మెల్యేను విమర్శించడం తగదన్నారు. ఎంతసేపు వైకాపా వాళ్లు రాసిచ్చిన స్క్రిప్టుచదువుతూ బిల్డప్ కోసం మాట్లాడుతున్నావన్నారు. అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని అరుస్తున్నావు ఎక్కడ వసూలు చేశామో ఆధారాలు చూపించాలన్నారు. ఎమ్మెల్యే ఒక మహిళ కాబట్టి మహిళ పడే కష్టాలు తెలుసునని ఆళ్లగడ్డ ఆసుపత్రి అభివృద్ధికి శ్రమిస్తున్నారన్నారు. నిన్ను నమ్ముకున్న కార్యకర్తలకే నీవు న్యాయం చేయలేకపోయావని వైకాపాలో చేరావనివిమర్శించారు. చికెన్ షాప్ ల వద్ద, శిల్పకళా మందిరాల వద్ద వసూళ్లు చేస్తున్నట్లు నిరూపించాలన్నారు. ఎమ్మెల్యే తో ఎవరు నష్టపోయారో తీసుకొని రావాలని ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నామన్నారు. అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు మీకు 11 సీట్లు ఎందుకిచ్చారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఏడు వైద్యశాలలకు ఒక్కొక్క వైద్యశాలకు 6 పడకల వంతున ప్రభుత్వం నుండి మన ఎమ్మెల్యే అఖిలప్రియ మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడేది భూమా కుటుంబమేనని మాఎమ్మెల్యే పై అసత్య ప్రచారం చేయవద్దని ఉంటే రుజువులు చూపించాలని వైకాపా నాయకులకు హితవు పలికారు. కౌన్సిలర్ హుస్సేన్ భాష,మండల టిడిపి నాయకులు బొమ్మిరెడ్డి, లక్ష్మిరెడ్డి, పత్తి పాపిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి బాలికల పాఠశాలలో వనం-మనం

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన విరుద్ధ పట్టణంలోని బాలికల జడ్పీహెచ్ఎస్ స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం – మనం అనే కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ ఎల్ ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యా కమిటీ చైర్మన్ రాజేష్ లతోకలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటినీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెట్లను పెంచండి నరక వద్దనే నినాదంతో మనమందరం బద్దులమై చెట్లను పెంచే విధంగా అందరి సహకారం ఉండాలన్నారు. విద్యార్థినీలు చదువుల పట్ల శ్రద్ధగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, మండలానికి, ఈ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణలోని గ్రౌండ్ కు ఈ మధ్యకాలంలోనే తన సొంత నిధులతో గ్రావెల్స్ను తోలించి గ్రౌండ్ ఏర్పాటు చేశానన్నారు. అదేవిధంగా విద్యార్థినీలకు చదువుకోవడానికి నా మిత్రుడు గౌరు వెంకట రామిరెడ్డితో మాట్లాడి ఆయన ద్వారా రెండు అదనపు గదులను ఏర్పాటు చేయించానన్నారు. ఈ మధ్యకాలంలోనే పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఈ. శ్యాం బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర నుండి బాలికల వసతి గృహానికి లక్ష 50 వేల రూపాయలతో పంచాయతీ ద్వారా పైపులైను ఏర్పాటు చేసి నీరు అందించామన్నారు.




మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ ఎల్ ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్

# హరితాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**టిడిపి సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి**




అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాలలో చెట్లను నాటుతున్న జిల్లా టిడిపి నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** హరితాంధ్ర ప్రదేశ్ కొరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం – మనం చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలయోగి బాలికల గురుకుల పాఠశాలలో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబుఆదేశాల మేరకు పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి ప్రసూన, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, వెల్దుర్తి మండల టిడిపి సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి , టి.బలరాం గౌడ్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః మనం చెట్లను కాపాడితే చెట్లు మనకు మన భవితరాలకు పిల్లలకు ఆక్సిజన్ అందిస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటే సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసూన టిడిపి సీనియర్ నాయకులైన బొమ్మన శివశంకర్ రెడ్డి, టి .బలరాంగౌడ్ లను శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులువీరభద్రుడు ఎం.బజారు, రాఘవేంద్ర గౌడ్, రాంబాబు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా..అక్కా..చెల్లి..అవ్వ..తాత..మీఓటు మాకే..!



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రతి ఐదు సంవత్సరాలకుఒకసారి జరిగే పార్లమెంటు. అసెంబ్లీ. స్థానిక సంస్థలకు జరిగేఎన్నికల్లో వివిధ పార్టీల మద్దతుతో పోటీచేసే అభ్యర్థులు నాయకులు పట్టణంలోను. గ్రామీణా ప్రాంతాల్లోను ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అయాగ్రామాలలో జరిగే బహిరంగ సభల్లోను ఇంటింట ఎన్నికల ప్రచారం పాల్గొని కాళ్లు అరిగెలా తిరిగుతూ ఓటర్లు వద్దకు వెళ్లితూ అన్నా..అక్కా..చెల్లి.. అవ్వ.. తాత..తమ్ముడూ.. మీఓటు మన పార్టీ అభ్యర్థికే మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీగ్రామానికి కావలసిన సంక్షేమ పథకాలుతో పాటు రోడ్లు. తాగునీరు. డ్రెయినేజీ ఇంటింటికీ మంచినీటి కొళాయిలు. ఇంకా అభివృద్ధి పనులు చేపట్టడ్తాం అంటూ హామీలు గుప్పించి తమచేత ఓట్లు వేయించుకొని తీరా గెలిచిన తర్వాత నెలలు గడుస్తున్నా నేటికీ తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని అయా గ్రామాల ప్రజలు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగేమండలంలోకంభళదిన్నే. మేకడోనా. హనుమాపురం. చిన్నకడుబూరు చిన్నతుంభళం. తదితర గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అయిన ప్రజాప్రతినిధులు. ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు అస్తవ్యస్తంగా తయారైందని అయినా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక బీసీ బాలుర వసతి గృహం లో పాఠశాల పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పదవ తరగతి చదివే విద్యార్థులు 2024– 25 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఫలితాలు సాధించేందుకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన పాఠశాల పాఠ్య పుస్తకాలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి ముస్తాక్ అహ్మద్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



పిల్లలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# పాఠశాలలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



**గడివేముల మేజర్ న్యూస్:** జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం గడివేములోను స్పెషల్ ఆఫీసర్ డిడి మైన్స్ అధికారి రామచంద్ర స్థానిక తహసిల్దార్ బివిఎన్ విద్యాసాగర్ మరియు ఎంపీడీవో శ్రీనివాసుల తో కలిసి మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల మరియు బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్, డ్రైనేజీ, ల్యాండ్ లెవలింగ్ పనులపై సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. పాఠశాలల వద్ద కాంపౌండ్ వాల్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు తగిన మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బాత్రూం మరమ్మతులు పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గురునాథం విఆర్ఓలు సామన్న, ప్రసాద్ నాయుడు, ఖాజా హుస్సేన్ ఆయా పాఠశాలల్లో ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** నైట్రోట్ అలవెన్సు ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు నిలిపివేత పై ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో ముందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో శుక్రవారం తెల్లవారు జామున నిరసన తెలిపినట్లు నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ తెలిపారు. నైట్ అవుట్ అలవెన్సు వేతనంతో కలిపి చెల్లించడానికి అధికారుల నిరాకరణఎందుకని ప్రశ్నించారు. ఆఫీసు ఉద్యోగులు నెలకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు షరీఫ్, సురేష్ బాబు, చంద్ర, భాష, వలి, నాగేంద్ర, ఖాసిం, లక్ష్మన్న, వెంకన్న, నవాజ్, భాస్కర్, ఓంకార్ సిబ్బంది పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

## చెట్టు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి: బర్డ్స్ ఈడి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని చెట్లు నాటాలని బర్డ్స్ స్వచ్ఛంద సంస్థల, హై స్కూల్, కాలేజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వలపర్ల పాల్ రాజారావు కోరారు. శుక్రవారం చాగలమర్రి మండల పరిధిలోని ముత్యాల పాడు సమీపంలో ఉన్న బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ లో చెట్లు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం మనం కార్యక్రమంలో భాగంగా చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని అప్పుడే కలుషితమైన వాతావరణం మార్పు చెంది కాలంలో వర్షాలు కురుస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బర్డ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సింధూర, బర్డ్స్ఒకేషనల్ కాలేజీ అధ్యాపక బృందం, బాస్ సత్యం సంస్థ కోఆర్డినేటర్ భాస్కర్, బర్నబాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై అవగాహన కార్యక్రమం




నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబరు 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా నేత్రదానం యొక్క ఆవశ్యకతను డాక్టర్ బిచ్చయ్య విద్యార్థులకు వివరించారు. దృష్టిలోపాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై నేత్రదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్నియాకు గాయం కావడం వల్ల అంటు వ్యాధులు సంభవించినప్పుడు ఇన్ఫెక్షన్ల వల్ల కార్నియా పాడవడం జరుగుతుందని దాని వల్ల దృష్టి లోపం సంభవిస్తుందని తెలిపారు. వ్యక్తి మరణించినప్పుడు 6గంటలలోపు ఐ బ్యాంకు వారికి సమాచారం అందివ్వాలని వారి నేత్రాలను ఐ బ్యాంకు వారు సేకరించి చూపులేక బాధపడే వారికి చూపునిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, షెహనాజి బేగం, సరోజమ్మ, గౌరి, వరలక్ష్మి, నాగేశ్వరరావు, బాలగంగాధర్ రెడ్డి, విద్యార్థినీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలంలో శాస్త్రోక్తంగా

# ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు

- ధర్మ ప్రచారంలో భాగంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
- వరలక్ష్మీ వ్రతంలో ప్రత్యేకంగా చెంచు గిరిజనులకు అవకాశం
- వ్రతంలో పాల్గొన్న దాదాపు 1500 మంది భక్తులు
- పాల్గొన్న వారందరికీ చీర, రవిక వస్త్రం,తులసి మొక్క అందజేత
- వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామి, అమ్మవార్ల దర్శనం,అన్న ప్రసాదాల ఏర్పాట్లు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా శ్రీశైల దేవస్థానంలో శ్రావణ నాల్గవ శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణ మండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు చెంచు గిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 600 మంది కిపైగా చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. దాదాపు 900 మంది ఇతరులు కూడా వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపించారు. ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి



ఒక్కరికోసం వేరువేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది. అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్త విధానంలో వ్రతకల్ప పూర్వకంగా వరలక్ష్మీదేవి వారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రత మహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది. వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ, చీర, రవిక



సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించుకుంటున్న దృశ్యం

వస్త్రం, పూలు, గాజులు, కంకణాలు, తులసిమొక్క, శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు అందజేశారు. భక్తులందరికీ చీర,తులసిమొక్కను ఈఏడాది మొదటిసారి అందజేయటం విశేషం. దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, ఆలయ విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు, పలువురు అధికారులు,ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, బండి ఆత్మకూరు, శ్రీశైలం, ఆళ్ళగడ్డ, పల్నాడు జిల్లాలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, ప్రకాశం జిల్లాలోని దోర్నాల, యర్రగొండపాలెం తదితర ప్రాంతాల నుంచి సుమారు 600 మందికి చెంచు భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

## జీవహింస మానండి.. మూగజీవులను రక్షించండి

### - మహానంది అరటి అతిమధురం
### - రాధామనోహర్‌దాస్ స్వామీజి

**మహానంది, మేజర్‌న్యూస్ :** సమస్త జీవకోటిలో మానవ జన్మ ఎంతో ప్రాముఖ్యమైనదని అట్టి మనిషి జీవితాన్ని ఎత్తిన ప్రతిఒక్కరు జీవహింస మానుకుని మూగజీవులను రక్షించాలని ప్రముఖ అధ్యాత్మిక గురువు, సనాతన హిందూ ధర్మ పరిరక్షకులు రాధామనోహర్‌దాస్ స్వామీజి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మహానంది క్షేత్రంలో పూజలు నిర్వహించారు. క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఏఈఓ మధు వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మలు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు. అనంతరం



మహానంది క్షేత్రంలో స్వామీజికి ప్రసాదాలు అందజేస్తున్న వేద పండితులు

ఆయన భక్తులకు సత్సంగం వినిపించారు. పరమేశ్వరుడి లీలపై భక్తులకు వివరించారు. అనంతరం మహానంది క్షేత్రంలో జలం అద్భుత సంపన్నమని ఈ నీరు పారి పండే అరటి పంట అతిమధురమని పేర్కొన్నారు. వీరి వెంట ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## భువనేశ్వర్ - బెల్గం పూజా వారాంతపు స్పెషల్ రైలు

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్ :** 02813 నెంబరు గల రైలు సెప్టెంబరు నెల 7వ తేదీ భువనేశ్వర్ నుంచి బయలుదేరి నంద్యాలకు సెప్టెంబరు నెల 8వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుని మరుసటి రోజు ఉదయం 3 గంటలకు బెల్గం చేరుకుంటుంది. ట్రెయిన్ నెంబరు 02814 బెల్గం నుంచి భువనేశ్వర్ స్పెషల్ పూజా ఎక్స్‌ప్రెస్ ప్రతి సోమవారం ఉదయం 7:30 గంటలకు బెల్గం నుంచి బయలుదేరి నంద్యాలకు సాయంత్రం 6:30 గంటలకు చేరుకుని విజయవాడ, వైజాగ్ మీదుగా భువనేశ్వర్ మంగళవారం మధ్యాహ్నం చేరుకుంటుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి శుక్రవారం తెలిపారు. ఈ రైలు 07-09-2024 నుంచి 30-11-2024 తేదీ వరకు ప్రతి వారం 13 ట్రిప్పులు తిరుగుతుందని తెలిపారు. నంద్యాల వాసులు ఈ వారాంతపు రైతులును ఉపయోగించుకోవాలని కోరారు. ఈ రైలు నంద్యాల జిల్లాలో నంద్యాల, డోన్ స్టేషన్‌లలో ఆగుతుందని తెలిపారు.



ఎంపీ బైరెడ్డి శబరి

నేడే సామాజిక ఎన్‌టీఆర్ భరోసా

## పెన్షన్ల పంపిణీ



కలెక్టర్ రాజకుమారి

**నంద్యాలనూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఈనెల 31వ తేదీ శనివారం రోజున ఇంటింటికి తిరిగి పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెన్షన్ల పంపిణీపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఆగస్టు 31వ తేదీనే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2,19,046మందికి వివిధ కేటగిరిల్లో పెన్షన్ల కింద రూ.92.56కోట్ల లబ్ధి చేకూరుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి దాదాపు 8,800మంది సచివాలయ సిబ్బందితో పాటు ఇతర శాఖల సిబ్బందిని కూడా వినియోగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులను సూచించారు. 31వ తేదీ ఉదయం 6గంటలకు అన్ని సచివాలయాల పరిధిలో పెన్షన్ల పంపిణీని ప్రారంభించి అదే రోజు సాయంత్రానికి నూరుశాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా లబ్ధిదారులు పెన్షన్లు అందుకోని పక్షంలో 2వ తేదీ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

మొక్కలు నాటుదాం

## పర్యావరణాన్ని కాపాడుదాం : మంత్రి బి.సి



మొక్కలు నాటుతున్న బి.సి దంపతులు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు తిరుపతి ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలని రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతుందని దానిని కట్టడిచేయాలంటే పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పెంచాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తిరుపతి ఆర్.అండ్.బి డి.ఈ తదితరులు పాల్గొన్నారు.






ప్రజల పక్షాన నిలబడి నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని వస్తున్న సూర్య దిన పత్రికకు, యాజమాన్యానికి , బనగానపల్లె నియోజకవర్గంలో 40సంవత్సరాల రాజకీయ చరిత్రను తిరగరాసిన మా ప్రియతమ నాయకులు సమాజమే దేవాలయంగా భావించి నిత్యం ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న జలదాత బనగానపల్లె అపర భగీరథుడు నియోజకవర్గ ప్రజల ఆశా జ్యోతి పేదల పాలిట పెన్నిధి రాష్ట్ర రోడ్లు భవనాల మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి గారికి, అధికారులకు, పాఠకులకు, విలేకరులకు, స్నేహితులకు
సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీమతి .బి.సి ఇందిరమ్మ గారు, శ్రీ.బి.సి జనార్ధన్ రెడ్డి గారు
రాష్ట్ర రోడ్లు భవనాల మరియు మౌళిక వసతుల
శాఖా మంత్రి